కథ

# మొక్కలు పిలుస్తున్నాయి

వీధి వరండాలో కూర్చొని పోస్ట్‌మ ే రాకకోసం ఎదురు చూస్తున్నారు రాజా రావుగారు.

''అప్పుడే ఇరవై రోజులైంది శ్రీ ర్ వెళ్లి. వెళ్లిన దగ్గర్నుండి ఒక్క లెటర్ కూడా రాయలేదు!'' అనుకున్నారు ్వగతంగా.

ఆయన చేతిలో ఉన్న న్యూస్ ేపర్ అలంకార ప్రాయంగానే మిగిలింది. చూపులు మాత్రం గేటునిదాటి వీధి కి తారట్లాడుతున్నాయి.

వీధిగేటు మొదలుకొని, లోపల వరండా వర ల సిమెంటు చప్టా నున్నగా మెరుస్తోంది.

ఆ చప్టాకిరుప్రక్కలా రకరకాల పూలమొ లు గాలికి అలవోకగా తలలూపుతూ నిలబడి ఉన్నా . వాటికి పూచిన వివిధ వర్ణాల పూలన్నీ కలిసి రం ం గుల పట్టుదారాలతో నేసిన తివాచీలా రమ్యంగా ె సి పోతున్నాయి.

గేటు దగ్గర ఉన్న ఇనుప ఆర్చీ మీదుగా సన్నజాజి తీగ పాకించి ఉంది.

'ఈ పూలమొక్కలన్నీ సుభద్ర ఆస్తి. వీటి ఈ రమణీయత వెనక ఎన్నో సంవత్సరాల సుభద్ర శ్రమ ఉ ' అనుకున్న రాజారావుగారి పెదవుల మీద చిన్న చిర ్వ మొలకెత్తింది.

ఒక్క పూలమొక్కలేనా, పెరటినిండా రకరకాల ళ్ల చెట్లు, కాయగూరల పాదులు, ఒకటా రెండా ఒక ్త తోటే వెలిసింది సుభద్ర కృషి మూలంగా.

దాదాపు పదిహేనిరవై ఏళ్ల కష్టం ఉంది ఈ ి ఇలా అభివృద్ధి చెందడానికి.

వీటిగురించి తనకీ, సుభద్రకి చిన్న చిన్న ం వులు, చిలిపి గిల్లికజ్జాలు..అబ్బో చాలా చరిత్రే ఉం

అప్రయత్నంగా ఆయన మనసు గతంలోకి త ి చూసింది.

★★★

రాజారావుగారికి, సుభద్రకి పెళ్లయ్యేసరికి ఆవె ి పద్దెనిమిదేళ్లు. పెళ్లికి ఆయన కట్నం వద్దన్నా ి అందరూ ఆయన మీద అపరిమితమైన గౌరవం పెం కున్నారు.

ఆయన వద్దన్నాసరే వినకుండా, సుభద్ర తం సీతారామయ్యగారు బాబామెట్టలో ఉన్న ఈ స్థల సుభద్రకి రాసిచ్చారు.

అప్పట్లో, ఆ ఏరియా అంత జనసమర్థంతో ని ఉండేది కాదు. ఇళ్లు కూడా అక్కడొకటి, ఇక్కడొకటి రేసినట్లుండేవి.

అప్పటికి ఆ స్థలంలో ఏం చేయాలన్నా ఆలోచన తాత్కాలికంగా ప్రక్కకు నెట్టేశారు రాజారావుగారు.

తరువాత ఓ పదేళ్ల సర్వీస్, శ్రీకాకుళంలో పూర్తిచేసి విజయనగరం తిరిగ్గి వచ్చారాయన.

అప్పుడే-ఆ ప్రాంతం కొంచెం కొంచెంగా అభివృ చెందుతోం

సుభద్ర అంది ఆయనతో ''ఏమండీ ఏనాటికైనా మనకి ఓ ఇల్లు అంటూ ఉండాలి కదండీ..పిల్లలు పై చదువులకి వస్తే మరి కుదరదు. అందుకే వారు పెరిగే లోపే మనం చిన్న ఇల్లు కట్టుకుందామండీ!?''

ఆయనకు కూడా ఆ మాటలు సబబుగానే తోచాయి.

వెంటనే లోన్‌కి అప్లై చేశారు. సుభద్ర కూడా పుట్టింటివారు పెట్టిన బాలతొడుగు పదిహేను తులాల బంగారం అమ్మేయమంది.

ఆరునెలలపాటు కష్టపడి, దగ్గరుండి ఇల్లు కట్టించుకున్నారు.

కిచెన్, రెండు బెడ్‌రూమ్‌లు, హాలు, పెద్ద వరండా..ఇవన్నీ కట్టాక కూడా చుట్టూతా బోలెడు జాగా మిగిలింది.

మంచిరోజు చూసుకొని గృహప్రవేశం చేశారు.

సరిగ్గా అప్పుడే జనించింది సుభద్రలో మొక్కలు పెంచాలన్న తపన.

అన్నిరకాల పూలమొక్కలు తెచ్చి ఇంటిముందున్న ఆవరణలో సిమెంట్ చప్టా కిరుప్రక్కల నాటింది.

పెరట్లో రెండు మామిడిమొక్కలు, నిమ్మమొక్కలు. కొబ్బరి, అరటి, జామ, బొప్పాయి ఇంకా కరివేపాకు మొదలైనవన్నీ వేసింది.

రోజూ వాటికి నీరు పెడుతూ, కుదుళ్లుకడుతూ సంరక్షణ చేసి ఎంతో మురిసిపోయేది.

ఆ మురిపెం ఎన్నాళ్లో నిలవలేదు. ఆ ఏడాది ఎండలకి ఆ ఏరియాలో ఉన్న నూతులన్నీ ఎండిపోయాయి.

కాస్త దూరంగా ఉన్న పెద్దబావి దగ్గర నుండి ఆ వీధి వారందరూ నీరు తెచ్చుకొనేవారు.

సుభద్ర నీళ్లు మోసి బాధపడుతూంటే చూడలేక, నెలకు యాభై ఇచ్చి ఓ మనిషిని కుదర్చాడు ఆయన.

కాని-మర్నాడు తెల్లారేసరికల్లా సుభద్ర బిందెపట్టుకొని నీళ్లకు రెడీ అయిపోయింది.

''ఎక్కడికి సుభద్రా! మనిషిని కుదర్చాను కదా!'' అయోమయంగా అడిగారాయన.

''డబ్బుకి నీరు పోసే మనిషి మొక్కలకి కూడా అంటే నీరు తెస్తాడా! నేను ఈ మొక్కలకి నీరు పెడతానండీ'' అంది సుభద్ర.

''నీకేం పిచ్చా! వెర్రా..మనుషులే నీళ్లు లేక ఎండి ఎరవళ్లు కలుస్తూంటే మొక్కలకి నీళ్లేంటి? మతిగాని పోయిందేంటి?'' కేకలేశారు రాజారావుగారు.

''నా యాతనేదో నేను పడతానంటే మీకెందుకు మధ్యలో..'' అంటూ ఆయన మాట కొట్టిపడేసింది సుభద్ర.

''నీకంత మోజుగా ఉంటే రోజూ పూలు కొని పెట్టుకో సుభద్రా! నేనొద్దన్నానా?'' అనునయంగా అడిగారాయన.

అప్పుడు సుభద్రేమందో తెలుసా ''నేను ఈ పూల మొక్కలు పెంచేది ఆనందం కోసమండీ! మనముంగిలంతా నిండిన పూలబాలలు గాలికి తలలూపుతూంటే కలిగే ప్రశాంతత ముందు నా శ్రమ ఏపాటిదీ!'' అంది మెరిసే కళ్లతో.

''పోనీ! ఓ రెండు బిందెలు పూలమొక్కలకి పోసుకో..పెరట్లో చెట్లకి కూడా ఎందుకు..అవేం ఇప్పుడు కాస్తాయా ఏం?'' అన్నారాయన ఇంకోసారి.

''ఇప్పుడు కాయకపోతే ఏం? మన పిల్లలు పెద్దయ్యేసరికైనా కాపు కాస్తాయికదా! ఫలితాన్ని అనుభవిస్తూ మన బిడ్డలు మనల్ని తలుచుకోవాలండీ!'' అంది స్థిరంగా.

ఇంకేమీ మాట్లాడలేక ఉండిపోయారాయన.

సుభద్ర పడే ఈ కష్టాన్ని చూడలేక, జియాలజిస్ట్‌ని సంప్రదించారాయన.

ఎండిపోయిన నూతిలోంచి బోర్ వేయవచ్చునని నీరు బాగా పడుతుందని టెస్ట్ చేసి చెప్పాడతను.

వెనువెంటనే అప్పు చేసి మరీ బోర్ తీయించారాయన.

సుభద్ర చిన్న పిల్లలా సంబరపడిపోయి గంతులు వేసింది. రెట్టించిన ఉత్సాహంతో మొక్కలను సాకేది.

కాలప్రవాహంలో పది ఏళ్లు కొట్టుకుపోయాయి.

పెరట్లో వేసిన కొబ్బరి, మామిడి, నిమ్మ ఇత్యాదుల్నీ అద్భుతమైన ఫలసాయాన్ని ఇవ్వడం మొదలెట్టాయి.

ఇంట్లో అవసరానికి సరిపడినన్ని వాడాక, మిగిలిన వాటిని చుట్టపక్కాలకి, చుట్టుప్రక్కలవాళ్లకీ పంచిపెట్టేది సుభద్ర.

అందరూ అనేవారు. ''సుభద్రమ్మగారూ! మార్కెట్లో అమ్మేయకూడదా..బోలెడు రేటు పలుకుతుంది'' అని.

''నాకిష్టం లేదు..అయినా అమ్ముకునేందుకు కాదు నేనివన్నీ పెంచింది..'' అని నవ్వేసేది సుభద్ర. ఇక పూల సంగతి చెప్పనే అక్కర్లేదు.

వీధిలో ఏ సందడి జరిగినా అందరూ వారింటికే పూల కోసం వచ్చేవారు.

వచ్చిన ప్రతివారి నోటినుండీ సుభద్ర ంద
ప్రశంసా వాక్యాలే..ఆమె స్తుతులే.. ''ఎంత ఎ ాకా
లమైనా సుభద్రమ్మగారిల్లు మాత్రం ఆ నవ
ఊటీయే...అంతటి చల్లదనం ఇక్కడ..'' అం .

అప్పుడు సుభద్ర ముఖంలో ంత
సంతోషం?..ఎన్ని మెరుపులు?

మొక్కలతోపాటు పిల్లలు కూడా పెరిగి పె వార
య్యారు.

పెద్దవాడు శ్రీధర్ ఢిల్లీలో ఇంజనీర్‌గా ప చేస్తు
న్నాడు. వాడికి నిరుడే పెళ్లి చేశారు. కోడలు ాడా
అనుకూలవతి.

నందనవనంలా ఉన్న ఇంటిని చూసి లు
రూప ఎంతో ఆనందాశ్చర్యాలను అనుభవిం ంది.
వచ్చినప్పుడల్లా అత్తగారి చేత పూలజడ వే ంచు
కొని చిన్నపిల్లలా సంబరపడిపోయేది.

''అత్తయ్యగారూ! వీటన్నింటికీ ఇంత స క్షణ
చేడానికి మీకెంత ఓపికో..'' అబ్బురంగా నేది
రూప.

సుభద్ర చిర్నవ్వుతో ఆమె తలను రకరకా ూల
దండలతో అలంకరించి ఆడపిల్లలు లేని లోట ీర్చు
కొనేది.

రెండోవాడు శ్రీకర్. ఆర్నెలక్రితమే వాడు టూ
రులో బ్యాంక్‌లో క్యాషియర్‌గా చేరాడు.

తన కళ్లముందే చెట్టంత ఎదిగిన తన కు
లను చూసి ఎంతో గర్వపడేవారు రాజారావుగ .

మొన్న పండగ సెలవులకి ఇద్దరు కొడ లూ
వచ్చారు.

ఆ సమయంలో రాజారావుగారికి తీ మైన
ఆస్తమా ఎటాక్ అయ్యింది.

చలిగాలిలో తిరగద్దన్నారు డాక్టర్స్. యినా
బయట తిరగడం తప్పనిసరి అయినప్పుడ ఎప్ప
టిదో పాత శాలువా ఒకటుంటే కప్పుకుని గేవారా
యన.


అది చూసి శ్రీకర్ అన్నాడు. ''నాన్న ! ఈ
శాలువా ఇక్ష్వాకుల కాలం నాటిదిలా ఉం క్రొత్తది
కొనుక్కోవడానికి మీకు తీరుబాటే లే పోనీ
లెండి..నెక్స్ట్‌వీక్ నా ఫ్రెండొకతను కాశ్మీర్ వె న్నాడు.
అక్కడనుండి మీకు మంచి షాలొకటి తెప్పిం రిజిస్టర్
పార్శిల్ చేయిస్తానులెండి..'' అన్నాడు ప్రేమ

ఆయన పొంగియారు కొడుకు తనమీ కనపరు
స్తున్న గౌరవాభిమానాలకి.

అది మొదలు రోజూ పోస్టుమాన్ కోసం దురుతె
న్నులు.

అతడు రావడం..వచ్చి మీకేమీ పోస్ట్‌లేద
నడం...వీటితో ఆయనలో నిరాశా, నిస్పృహ చోటుచే
సుకున్నాయి.

''తన పిచ్చిగానీ వాళ్లకివన్నీ గుర్తుంటా ! ఏదో
వాళ్ళ గోల వారిది. వెళ్లాక వాడి దగ్గర్నుండి క్షే సమాచా
రాలతో ఉత్తరమే రాలేదు! అప్పుడే సుభద్ర ంగపెట్టు
కుంటోంది..'' అనుకుంటూ ఉన్నారు వారంగా



ఆయన.

''ఏమిటీ..పార్శెల్ కోసం చూస్తున్నారా..అయినా ఇక్కడే ఓ శాలువా కొనుక్కోరాదా..వాడికి జ్ఞాపకం ఉందో లేదో ఈ విషయం..ఓ నాలుగైదు వందలు పెడితే మంచి శాలువాయే వస్తుంది..'' సుభద్రమ్మ మాటలతో ఈ లోకంలోకి వచ్చారు రాజారావుగారు.

''నీకేం తెలుసే! కన్నబిడ్డల ద్వారా పొందే చిరుకానుకలు ఎంతటి ఆనందాన్నిస్తాయో..మన చేత్తో కొనుక్కున్నదానికీ..వాడు బహుమతిగా ఇచ్చింది కప్పుకోడానికీ తేడా లేదూ!'' కాస్తకోపంగా అన్నారాయన.

''సర్లెండి..మీతో నాకెందుకు వాదన..మీ పని మీరు కానివ్వండి..ఇదుగో ఈ టీ తీసుకోండి..'' అంటూ తన తోపాటు తెచ్చిన టీ కప్‌ని ఆయనకి అందించి లోపలికి నడిచింది సుభద్రమ్మ.

ఆరోజు కూడా పోస్ట్‌మాన్ రిక్తహస్తమే కనబర్చాడు.

''ఇంకో రెండ్రోజులు చూసి, ఇక్కడే కొనుక్కుంటే పోతుంది సుభద్ర చెప్పినట్లు'' అనుకుంటూ పేపర్లోకి దృష్టి సారించారు రాజారావుగారు.

★★★

మరో నాలుగు రోజులు గడిచాయి. ఎప్పటిలాగే వీధి వరండాలో కుర్చీలో కూర్చున్నారాయన.

ఇంతలో ప్రక్కింటివాళ్ల సుజన వచ్చింది. ''అంకుల్! ఆంటీ ఏరి'' అంటూ.

''లోపలుంది వెళ్లమ్మా!'' అన్నారాయన ఆప్యాయంగా.

''ఏం లేదంకుల్! ఇవాళ వదినకి సీమంతం కదా! ఆంటీనడిగి పూలు కోసుకుందామని'' అంటూ లోపలికి వెళ్లి సుభద్రమ్మనడిగి, బయటికి వచ్చి పూలు కోసుకోనారంభించింది సుజన.

ఎరుపు, తెలుపు, పసుపు, రోజా మొదలైన రంగుల గులాబీలన్నీ ముగ్ధమోహనంగా ముద్దుగా అలరారుతున్నాయి.

ఒక ప్లాస్టిక్ కవరు నిండా కనకాంబరాలు, సన్నజాజ మొగ్గలు, గులాబీలు అన్నీ కోసుకొని ''థాంక్స్ ఆంటీ! వస్తాను'' అంటూ తుర్రుమంది సుజన.

కె. కె. భాగ్యశ్రీ

ఇంతలో లోపల్నుంచి ఒక ప్లేటు నిండా జామ కాయ ముక్కలు పట్టుకొచ్చారు సుభద్రమ్మగార.

ఒక్క ముక్క తీసి నోట్లో వేసుకున్నారు రా రావు గారు.

దోర్గగా మగ్గి, తియ్యగా ఎంతో రుచిగా ఉన సువి.

''సుభద్ర అన్నది నిజమే! ఆనాడంత కష్ట పట్టే కదా! ఈనాడు వీటి రుచినిలా ఆస్వాదించ గుగు తున్నాం. ఈ క్రెడిట్ అంతా సుభద్రకే దక్కాలి.. అని మనసులోనే అభినందించారు రాజారావుగారు.

''పోస్ట్..'' అన్న కేక విని ఉలిక్కిపడి గేటు వైప చూశా రాయన.

చేతిలో ఏదో పార్శిల్‌తో గేటు తీసి లోపలి వస్తు న్నాడు పోస్ట్‌మాన్ వసంతరావు.

ఒక్కసారి ఆయన వదనం వెయ్యివోల్ట్‌ల వృద్ధీ పంలా వెలిగిపోయింది.

''సార్! మీ అబ్బాయి దగ్గర్నుండి రిజిస్టర్డ్ ప్సల్! ఇక్కడ సైన్ చేయండి..'' అన్నాడు పోస్ట్‌మాన్.

అతను చెప్పినచోట సంతకం చేసి పార్శిల్ అ ముకు న్నారాయన.

''నాకు తెలుసు. నా ష్టలు రత్నాలే..రత్నాలు..నేనంటే వారికి ఎనలేని సుభ క్తులు..ప్రేమానురాగాలు..'' అంటూ పార్శిల్ ఓపెన్ చేశారు రాజారావుగారు.

చింతపిక్కరంగు మీద జరీ వర్క్‌తో మిలమి మెరు స్తున్న అసలైన ఉన్ని శాలువా, అద్భుతంగా ఉం కళ్లు చెదిరేలా ఉంది.

ఆనందంతో ఆయన మది ఉప్పొంగిపోయిం

మడత విప్పగానే అందులోంచి ఓ కాగితం ందప డింది.

దాన్ని తీసి చదవనారంభించారాయన సుభ మ్మకి కూడా వినిపించేటట్లుగా.

''పూజ్యులైన నాన్నగారికి,

నమస్కారములు. మీ ఆరోగ్యం బాగుంద తలు స్తాను. మీతో చెప్పినట్లుగా వెంటనే శాలువా పం కపో యాను. ఈమధ్య ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్ జరిగి . ఆ హడావిడిలో మీకు పార్శిల్ చేసేసరికి ఆలస్య ంది. నన్ను క్షమించండి. మమ్మల్ని ఇంతవాళ్లని చే మీ ఋణం ఈవిధంగా అయినా తీర్చుకోకపోతే మా ఈ జన్మకే అర్థం లేదు. మీ ఆరోగ్యం జాగ్రత్త..చలిగాలిలో తిరక్కండి..మీకీ కానుక నచ్చిందనే అనుకుంటాను. అమ్మ ఎలా ఉంది? అమ్మిచ్చిన మామిడికాయ పచ్చడి మొత్తం మా రూమ్‌మేట్ ఊదిపారేశాడు. అమ్మ ప్రేమ లాగే ఆమె చేతి ఊరగాయ కూడా అద్భుతమని చెప్పండి..ఈసారి నేనొచ్చినపుడు ఏకంగా జాడీడు పచ్చడి పట్టుకెళ్లానని కూడా చెప్పండి..అమ్మకి కూడా నా నమస్కారాలందచేయండి..ఇంతే సంగతులు..

ఇట్లు

మీ అబ్బాయి శ్రీకర్

ఆ ఉత్తరం చదివి ముదముతో మది పులకించి పోయిందాయనకి.

''చూశావుటోయ్! మన పిల్లలు ఎంత ఎత్తుకు ఎది గారో..'' గర్వంగా మీసం మెలేశారాయన.

''చాల్లెండి! సంబడం..'' మురిపెంగా విసుక్కున్నా రావిడ.

''ఉండు..దీన్ని కప్పుకొని నేనెలా ఉన్నానో అద్దంలో చూసుకుంటానొక్కసారి'' అంటూ లోనికి నడిచి, అద్దం ముందు నిలచి భుజాలమీదుగా శాలువాను కప్పుకొని అటూ, ఇటూ పరికించి చూసుకున్నారాయన.

అద్దంలో తన ముఖాన్ని చూసుకున్న ఆయనకి హఠాత్తుగా ఓ విషయం అర్థమైంది.

తన ముఖంలో కనబడుతున్న ఈ వింత మెరుపు..ఈ వర్ణించలేని సంబరం..తను ఇదివరకె న్నడూ అనుభవించలేదు.

కాని..కాని..ఇలాంటి మెరుపే ఎక్కడో చూశాడు. ఈ దేదీప్యమైన కాంతి తను ఎన్నడో తిలకించాడు! ఎక్కడా..'' ఆలోచిస్తున్న ఆయన మస్తిష్కంలో ఓ ఆలో చన తళుక్కుమంది.

''యస్! ఇదే మెరుపుని నేను నా సుభద్ర ముఖంలో చూశాను. తన చేతుల్తో కుదుళ్లు కట్టి, నారు పోసి, నీరుపెట్టి తను పెద్దచేసిన మొక్కల నుండి తొలి ప్రకృతి కానుకల్ని అందుకున్ననాడు..నా సుభద్ర ముఖంలో తాండవించిన సంతోషం, అంబరాన్ని తాకిన సంబరం..అవే..అవే..మెరుపులు'' అనుకున్న ఆయన అంతరంగం భార్యమీద గౌరవంతో నిండిపోయింది.

ఏమిచ్చామని ఈ మొక్కలకంత కృతజ్ఞత.

చెంబుడు నీళ్లు పోశామని..గుప్పెడు మన్ను వేశా మని..దోసెడు పూలు..బుట్టెడు పళ్లు..చల్లగాలి అందిస్తూ తమ కృతజ్ఞతని చాటుకుంటున్న తమ ఇంటి ఆవరణలోని చిట్టి చిట్టి పూలమొక్కలు..పొట్టిపొట్టి పళ్ల చెట్లు..

తల్లిదండ్రులుగా, కన్నందుకు తమ వంతు కర్త వ్యంగా వారినింతవారిని చేసినందుకు తమకి కానుకలం దిస్తున్న కన్నబిడ్డలూ..

రెండింటి ఫలితం ఒక్కటేననిపించింది రాజారావు గారికాక్షణం.

మొక్కలైనా, పిల్లలైనా..సరైన పెంపకంలో..అప్యా యతానురాగాలతో పోషిస్తే సత్ఫలితాలను ఒసంగుతా యనడానికి ఇంతకన్నా తార్కాణం ఇంకేం కావాలి!''

నిజమే..మల్లెల మొక్క మధుర సువాసనలు..జాజి తీగ మోసుకొచ్చే గాలి గంధాలు..గులాబీల గుబాళిం పులు..మందారాల మూగ భాష్యాలు వీటి విలువ కట్టగ లిగే సామర్థ్యం ఎవరికుంది!

అవి పంచి ఇచ్చే అమృతతుల్యమైన అనుభూతుల వెల్లువలో కొట్టుకుపోగలిగితే ఎంతటి పారవశ్యం కలుగు తుంది!

''సుభద్రా! నువ్వే కరెక్ట్..మనం పాలించిన మన ఇంటి మొక్కలు..మనం లాలించిన మన ప్రేగుతెంచుకు పుట్టిన పిల్లలు..ఇవి..ఇవి..ఇచ్చే బహుమతులు పొందటం వలన లభించే సంతృప్తి ఏమిటో అనుభవపూ ర్వకంగా తెలుసుకున్నాను.''

ఆమె రెండు చేతుల్నీ తన రెండు చేతుల్తో పట్టుకొని ఆ చేతుల మీద చిన్నగా ముద్దుపెట్టుకుంటూ అన్నారా యన.

చిన్నగా సిగ్గుపడింది ఆవిడ ఆ చర్యకి.

మర్నాడుదయం చీకటితోనే లేచి మొక్కలన్నింటికీ, గొట్టంతో నీరు పెడుతున్న రాజారావుగారిని చూసి ఆవిడ మది ఆనంద తరంగితమైంది..

మొక్కలన్నీ 'సదా మీ సేవలో' అని పిలుస్తున్నట్లుగా తలలూపుతున్నాయి, ప్రకృతి పంపిన ఆహ్వానంలా.

★

